క్లుప్తంగా

సమయపాలన తప్పనిసరి

ఇచ్ఛాపురం రూరల్: పని ప్రదేశంలో సమయపాలన పాటించడం ద్వారా వేతనదారులు గరిష్ట వేతనం పొందేందుకు సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కె.రామారావు సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో క్షేత్రసహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఫేక్ మస్తర్లు వేస్తున్నారని పలు గ్రామాల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని, నిజ నిర్ధారణ అయితే సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్‌తో పాటు మేట్‌ను తొలగిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఏపీవో పి.శ్రీనివాసరావు, వీఆర్వో ఉప్పాడ రాజారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు బెందాళం మణికంఠ, పితంబర్ తదితరులు పాల్గొన్నారు.

'పశుబీమాను వినియోగించుకోవాలి'

మందస: రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతమైన ఆశయంతో అమలు చేస్తున్న వైఎస్సార్ పశుబీమాను సద్వినియోగం చేసుకోవాలని మందస పశు వైద్యాధికారి డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్ కోరారు. మందసలో గురువారం ఆయన మాట్లాడుతూ.. ఒక్కో సంకర జాతి పాడి పశువుకు రూ.400లు ప్రీమియం చెల్లిస్తే మూడేళ్ల పాటు బీమా వర్తిస్తుందన్నారు. బీమా చేసిన పశువు మరణిస్తే రూ.30 వేల నష్ట పరిహారం చెల్లించబడుతుందని, దేశవాళీ ఆవుకు రూ.200లు ప్రీమియం చెల్లిస్తే రూ.15 వేల పరిహారం వస్తుందన్నారు.

సోంపేట: పశుబీమా వలన కలిగే ప్రయోజనాలపై పాడి రైతులకు అవగాహన కల్పించాలని టెక్కలి పశుసంవర్ధక శాఖ డీడీ డాక్టర్ వి.జయరాజ్ సూచించారు. ఈ మేరకు పట్టణంలోని కార్యాలయంలో సోంపేట డివిజన్ పరిధిలో పశువైద్య సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏడీ కె.అప్పలస్వామి, బారువ, కంచిలి పశు వైద్యాధికారులు ఎ.చైతన్య, టి.శిరీష తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ జట్టుకు జెర్సీలు అందజేత

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 19వ వార్డు సూదికొండ గ్రామానికి చెందిన కొండమ్మ తల్లి క్రికెట్ టీమ్ సభ్యులకు వైఎస్సార్‌సీపీ నాయకులు జెర్సీలను గురువారం అందజేశారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధికార ప్రతినిధి శిష్టు గోపి తన సొంత నిధులతో పీఏసీఎస్ అధ్యక్షుడు పైల వెంకటరావు, సచివాలయం కన్వీనర్ బడగల బల్లయ్య, 20వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి అంబటి ఆనందరావు, 31వ వార్డు కౌన్సిలర్ జోగి సతీష్‌ల చేతులమీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బగాది సింహాచలం, అట్టాడ ప్రసన్న, సీపాన శ్రీరాములు, పిట్టా భాస్కరరావు, కొనారి ఆది, మార్పు చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌టీకే కిట్లుది కీలకపాత్ర

కవిటి: జల్ జీవన్ మిషన్ పథకం నిర్వహణలో ఎఫ్‌టీకే కిట్ల వినియోగానిదే కీలకపాత్ర అని కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు. సచివాలయం పరిధిలో జల్‌జీవన్ మిషన్ ఎఫ్‌టీకే కమిటీ సభ్యులు, అధికారులతో అత్యవసర సమావేశం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్ వంశీ, వెంకటరమణ, ఎంపీటీసీ పి.నీలాచలం, ధర్మారావు, దుర్యోధన తదితరులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో వార్డు వెల్ఫేర్ కార్యదర్శులు, మెప్మా సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్ సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. సమావేశంలో సిటీ మిషన్ మేనేజర్ పిన్నింటి మోహనరెడ్డి, సీవో స్వప్నకుమారి, డీఈవో బోర విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

'పోస్టుల మంజూరు హర్షణీయం'

టెక్కలి: ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు పర్యవేక్షణ కోసం ప్రతీ మండలానికి రెండేసి ఎంఈవో పోస్టులను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయడంపై వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మినేని చందనరావు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

హుండీలు లెక్కింపు

టెక్కలి: స్థానికంగా దేవదాయ, ధర్మాదాయ శాఖ పరిధిలో ఉన్న పలు దేవాలయాల్లో హుండీలను గురువారం లెక్కించారు. లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో పర్యవేక్షణ అధికారి ప్రభాకరరావు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేపట్టారు. దీనిలో భాగంగా రూ.29,843 ఆదాయం వచ్చినట్లు ఈవో వి.వి.ఎస్.నారాయణ తెలియజేశారు. అలాగే సంతోషిమాత ఆలయం హుండీ లెక్కింపులో రూ.33,292 ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు.

ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

కంచిలి: మండలంలో నీటి ఎద్దడి ఏర్పడిన వివిధ గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టినట్లు ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కంచిలి పంచాయతీ పరిధిలో బలియాపుట్టుగ కాలనీ, గొల్లకంచిలి గ్రామాలు, డోలగోవిందపురం గ్రామాలకు ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తున్నామన్నారు.

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 31వ వార్డులో తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని తక్షణమే సరఫరా చేయాలని, జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో నమోదు చేయగా అధికారులు స్పందించి తాగునీరు అందించారు. వార్డుకు చెందిన తోట ప్రశాంత్ అనే వ్యక్తి స్పందనలో పెట్టడంతో సీతారామనగర్‌కు ట్యాంకర్‌తో అందజేస్తున్నారు.



కంచిలి: అవార్డులు అందుకున్న విద్యార్థులతో ఎంపీపీ దేవదాస్‌రెడ్డి తదితరులు



టెక్కలి: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, పక్కనే కృపారాణి, దువ్వాడ వాణి తదితరులు



నందిగాం: విద్యార్థినిని సత్కరిస్తున్న పేరాడ తిలక్ తదితరులు

ప్రభుత్వ విద్యకు ప్రోత్సాహం



ఇచ్ఛాపురం: విద్యార్థులను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు

- విద్యార్థులకు జగనన్న 'ఆణిముత్యాలు'

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని వక్తలు అన్నారు. పలాస, టెక్కలి, ఇచ్ఛాపురం నియోజకవర్గ స్థాయిలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించడంతో పాటు సన్మానించారు. విద్యార్థులు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ఉపయోగించుకొని, భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.

– సాక్షి నెట్‌వర్క్



టెక్కలి: విద్యార్థులను సన్మానించి ప్రోత్సాహకాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ తదితరులు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న దువ్వాడ వాణి తదితరులు

సంతబొమ్మాళి: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ వాణి అన్నారు. మండలంలోని మలగాం పంచాయతీ పుక్కళ్లవానిపేట, కారిపేట గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలు తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.

నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజ్యలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు సురాడ వెంకటేష్, కొండయ్య, సవరయ్య, ఎం.రమణమూర్తి, పి.మేనకేతనరెడ్డి, ఎం.అప్పారావు, ఎన్.భీమారావు, పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



భూమిపూజ నిర్వహిస్తున్న ఎంపీపీ దాస్ తదితరులు

సోంపేట: గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. మండలంలోని సుంకిడి పంచాయతీ పరిధి కొర్రాయి పేట, కొరంజిభద్ర గ్రామాల్లో బస్ షెల్టర్ల నిర్మాణానికి గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో సుంకిడి సర్పంచ్ శిలగాన భాస్కరరావు, ఏఎంసీ చైర్మన్ బతకల మోహనరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ పాల్గొన్నారు.

'ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలి'

టెక్కలి: అంగన్‌వాడీ సిబ్బందికి ప్రభుత్వ పథకాలు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట గురువారం నిరసన చేపట్టారు. అదనంగా జీతాలు చెల్లించాలని, ప్రభుత్వ పథకాలు వర్తించే విధంగా చూడాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందజేయాలని కోరారు.

తప్పుడు ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవు

- సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి



మాట్లాడుతున్న సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి

ఇచ్ఛాపురం: తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేసినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని రథంవీధిలో సీడాప్ కార్యాలయం వద్ద గురువారం ఆయన మాట్లాడుతూ.. తనపై ఈనాడు దినపత్రికలో వచ్చిన కథనాన్ని ఖండించారు. తన వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఇటువంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆ కథనాన్ని ఎవరైనా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అలాగే అసత్య కథనాన్ని ప్రచురించిన పత్రికపై సైతం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

ఉత్సాహంగా జేవీకే కిట్లు పంపిణీ

ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో పండగ వాతావరణంలో పాఠశాలల్లో జగనన్న విద్యా కానుక కిట్లను గురువారం ఉత్సాహంగా పంపిణీ చేశారు. వరుసగా నాలుగో విడత అందజేసిన కిట్లను విద్యార్థులు వినియోగించుకొని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వక్తలు సూచించారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బలోపేతమవుతోందని పేర్కొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఇచ్ఛాపురం రూరల్: అయ్యవారిపేటలో...



వజ్రపుకొత్తూరు: కిట్లు అందుకున్న విద్యార్థులతో శ్రీనివాసరావు తదితరులు



కంచిలి: విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ లోలాక్షి



ఇచ్ఛాపురం రూరల్: ఇన్నేసుపేట గ్రామంలో...

తండ్రి పేరు మార్చేసి టీసీ

- భీంపురం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల సిబ్బంది నిర్వాకం

టెక్కలి: మండలంలోని భీంపురం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఇటీవల పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన, టెక్కలి మండలం ముఖలింగాపురం పంచాయతీ చిన్నకేదారి గ్రామానికి చెందిన నాయుడు నందిని పాఠశాల నుంచి టీసీ తీసుకుంది. అయితే టీసీ, స్టడీ సర్టిఫికెట్లలో తండ్రి పేరును పాఠశాల సిబ్బంది మార్చివేసి రాయడంతో విద్యార్థిని ఆందోళన వ్యక్తం చేస్తోంది. వాస్తవానికి నందిని తండ్రి పేరు పోతయ్య, తల్లి పేరు ముత్యాలుగా రేషన్ కార్డు, ఆధార్‌కార్డులో ఉన్నప్పటికీ, పాఠశాల సిబ్బంది మాత్రం ఆయా పేర్లకు బదులుగా తండ్రి పేరు శ్రీను (లేట్)గా నమోదు చేశారు. అయితే ఇదే విషయమై విద్యార్థిని తల్లిదండ్రులు పాఠశాల సిబ్బందిని ప్రశ్నించగా తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఈనాం భూములపై గ్రామసభ



గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

కోటబొమ్మాళి: మండలంలో చిన్నసాన పంచాయతీ గుడివాడ రెవెన్యూలోని ఈనాం భూములపై తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో రైతులకు గురువారం గ్రామసభ నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా భూములను సాగు చేస్తున్నామని, వాటిపై భూహక్కు కల్పించాలని పలువురు రైతులు తహసీల్దార్‌కు విన్నవించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రఘుపతి మధు, ఆర్ఐ శివరామకృష్ణ, సర్పంచ్ బోనెల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి సత్కారం



దిలీప్‌ను సత్కరిస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు: మండలంలోని కొత్తపేట పంచాయతీ దిబ్బవానిపేటకు చెందిన దాసరి దిలీప్ పదో తరగతిలో 563 మార్కులు సాధించడంతో అతడికి గ్రామానికి చెందిన సీఫేరర్స్ సేవా సమితి, హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థలు సంయుక్తంగా గురువారం సత్కరించారు. పాతటెక్కలి ఉన్నత పాఠశాలలో చదివి ద్వితీయ స్థానంలో నిలిచినందుకు రూ.20 వేల నగదు బహుమతి, జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో సంస్థల ప్రతినిధులు సందెయ్య, గీత చిరంజీవి, గీత గోపి, లండ నాగరాజు, బాబూరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త కనిపిస్తే ఉపేక్షించేది లేదు

- సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి



సమీక్ష నిర్వహిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

టెక్కలి: జగనన్న స్వచ్ఛ సంకల్పానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని, రోడ్లపై చెత్త కనిపిస్తే ఉపేక్షించేది లేదని సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి స్పష్టం హెచ్చరించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని ఎంపీడీవో, ఈవోపీఆర్డీలతో సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 23లోగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రోడ్లపై చెత్త లేకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై చెత్త వేస్తున్న వ్యాపార సముదాయాలపై జరిమానాలు విధించాలన్నారు. రానున్న వర్షాకాలంలో మురుగు నీటి కాలువల్లో చెత్త నిల్వలు లేకుండా, ఇప్పటి నుంచి ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు వారి పరిధిలో ప్రతి ఇంటికీ వెళ్లి చెత్త సేకరణపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే చెత్త సంపద తయారీ కేంద్రాల్లో గ్రీన్ అంబాసిడర్లు సక్రమంగా పనిచేసే విధంగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాల్లో తయారైన వర్మీ కంపోస్టును రైతులకు అమ్మకాలు చేయాలని పేర్కొన్నారు. అలాగే పంచాయతీకు రావాల్సిన వివిధ రకాల ట్యాక్స్‌ల వసూళ్లు వేగవంతం చేయాలన్నారు. వీటితో పాటు జనరల్ ఫండ్ సమకూర్చడానికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.

'దిశ'యాప్‌పై అవగాహన అవసరం



కవిటి: విద్యార్థినులతో దిశయాప్ స్పెషల్ డ్రైవ్‌లో ఎస్ఐ రాము తదితరులు



టెక్కలి రూరల్: దిశయాప్ డౌన్‌లోడ్ చేయిస్తున్న పోలీసులు

టెక్కలి రూరల్: మహిళలకు దిశయాప్‌పై అవగాహన అవసరమని టెక్కలి సీఐ సూర్యచంద్రమౌళీ అన్నారు. గురువారం టెక్కలిలో రద్దీగా ఉండే ప్రదేశాల్లో దిశయాప్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థినులు, మహిళలతో సెల్‌ఫోన్‌లో దిశయాప్ డౌన్‌లోడ్ చేయించి, ఏవిధంగా వినియోగించాలో సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కవిటి: దిశయాప్ మహిళలకు స్వీయ రక్షణ కవచంగా పనిచేస్తుందని ఎస్ఐ కె.రాము అన్నారు. కవిటి కొత్తూరు బీఎస్ఆర్ విద్యాసంస్థల్లో విద్యార్థినులకు దిశయాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది వజ్జ జయప్రకాష్, జల్లు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

నారాయణపురంలో గడప గడపకూ నేడు

మందస: మండలంలోని ఉద్దాన ప్రాంతమైన నారాయణపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు సర్పంచ్ బత్తిని తేజేశ్వరరావు, ఎంపీటీసీ గొరకల పార్వతిలు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో జరగనున్న కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనాలని కోరారు.

విద్యుత్ డివిజన్ కార్యాలయం ప్రారంభం

పలాస: పలాస విద్యుత్ డివిజన్ నూతన కార్యాలయాన్ని గురువారం ఎస్ఈ దేవప్రసాద్ చేతులమీదుగా ప్రారంభించారు. అలాగే కార్యాలయం డీఈఈగా కృష్ణమూర్తి బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో టెక్కలి డీఈ రాజశేఖర్, ఏఈలు, ఏఎస్‌వోలు, యూనియన్ నాయకులు ఎం.హిమగిరి, కె.గిరిశ్వరరావు, గారా రాజారావు, లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టులను భర్తీ చేయాలి

ఇచ్ఛాపురం: స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాలలో అవసరమైన ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేసేలా చూడాలని పాఠశాల హెచ్‌ఎం, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం కోరారు. ఈ మేరకు గురువారం పట్టణానికి వచ్చిన ఎమ్మెల్సీ నర్తు రామారావుకి వినతి పత్రం అందజేశారు. అలాగే మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మికు వినతి పత్రం అందజేశారు.

పోలీసుస్టేషన్ సందర్శన

సంతబొమ్మాళి: స్థానిక పోలీసుస్టేషన్‌ను జిల్లా ఎస్పీ రాధిక గురువారం సందర్శించారు. స్టేషన్ రికార్డులను తనిఖీలు చేశారు. క్రైమ్ రేటును పరిశీలించారు. ఆమెతో పాటు టెక్కలి డీఎస్పీ భరత్‌చంద్రారెడ్డి, ఎస్ఐ మధుసూదనరావులు ఉన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

కాశీబుగ్గ: తమను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ పలాస-కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ఎదుట మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు సీహెచ్ మురగన్ మాట్లాడుతూ దశాబ్దాలుగా మున్సిపాలిటీ శానిటేషన్ విభాగం, ఆఫీసలలో కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందన్నారు. పర్మినెంట్ చేయడంలో మున్సిపల్ కార్మికులను విస్మరించడం తగదని పేర్కొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ మేనేజర్ వై.అప్పలస్వామికి అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నెయ్యిల గణపతి, కార్మికులు కూర్మారావు, రవి, రమేష్, వెంకట్, సీతమ్మ, సావిత్రి, లోకనాథం, శేఖర్, తిరుపతి, గులాబీ, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

ఆసరా సొమ్ము అందజేత

సాక్షి ఎఫెక్ట్

కోటబొమ్మాళి: స్థానిక ఇండియన్ బ్యాంక్‌కు సంబంధించి ఎత్తురాళ్లపాడు, శ్రీజగన్నాథపురం గ్రామాలకు చెందిన 50 డ్వాక్రా సంఘాల సభ్యులకు, ఆసరా సొమ్ములు ఇంకా బ్యాంక్ ఖాతాల్లో జమ చేయలేదని బుధవారం సాక్షి పత్రికలో 'బ్యాంక్ జాప్యం – డ్వాక్రా మహిళలకు శాపం' శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు సుమారు రూ.20 లక్షలు మహిళల వ్యక్తిగత ఖాతాలకు బుధవారం జమ చేసినట్లు ఏపీఎం కె.రాము తెలియజేశారు. మరిన్ని గ్రూపులకు శుక్ర, శనివారాల్లో అందజేస్తామని పేర్కొన్నారు.

రక్తదాన శిబిరం రేపు

కాశీబుగ్గ: కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు పలాస ఆర్డీవో కార్యాలయం నుంచి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పలాస డివిజన్ పరిధిలో గల రెవెన్యూ, పోలీసు, మున్సిపాలిటీ, సచివాలయ సిబ్బంది, ఇతర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న సిబ్బందితో పాటు వలంటీర్లు, ప్రజాప్రతినిధులు, యువత పాల్గొని జయప్రదం చేయాలని పలాస రెవెన్యూ డివిజనల్ అధికారి సీతారామమూర్తి కోరారు.